News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :305 | ఖమ్మం | శుక్రవారం,డిసెంబర్ 15, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కొత్త కాన్వాయ్ కొనను.. సొంత కారే వాడుతున్నా

## లీకేజీలపై విచారణ సిటింగ్ జడ్జితో జరిపించాలంటూ హైకోర్టులో అఫిడవిట్ వేస్తాం

## కొత్త టీఎస్‌పీఎస్సీతో ఉద్యోగ నియామకాలు

- నిజాయితీపరులైన అధికారులకే కీలక పోస్టింగ్‌లు
- మంత్రులతో చర్చించి అన్ని శాఖలపై శ్వేతపత్రాలు
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీసీలో అతిథి భవనం
- ఒక్క ప్రజాభవన్ ఆవరణలోనే అనేక భవనాలు
- డిప్యూటీ సీఎం నివాసం, ప్రజావాణితోపాటు
- సీఎం క్యాంప్ ఆఫీసు, గెస్ట్‌హౌస్‌కు ఉపయోగిస్తాం
- స్కిల్ డెవలప్‌మెంట్ కోసమూ ఒక భవనం
- పార్లమెంటు తరహాలో అసెంబ్లీలో సెంట్రల్ హాలు
- మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుకునేలా ఏర్పాట్లు
- రాయదుర్గం మెట్రో ప్లాన్ అనుకూలమైనది కాదు
- అధిష్ఠానంతో మాట్లాడాక మంత్రివర్గ విస్తరణ
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ : టీఎసపీఎస్సీ పేపర్ల లీకేజీల వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరపాలన్నది తమ ప్రభుత్వ వైఖరి అన్నారు. ఈ మేరకు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. ఇప్పటికే టీఎసపీఎస్సీ అవకతవకలు, ఉద్యోగ నియామకాల పరీక్ష పేపర్ల లీకేజీపై హైకోర్టులో కేసు నడుస్తోంది. గత ప్రభుత్వం ఈ కేసు విచారణ సందర్భంగా వాదిస్తూ దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశామని, పలువురిని అరెస్టు కూడా చేశామని పేర్కొంది. ఆ కేసు ఇంకా విచారణలోనే ఉంది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో దీనిపై మళ్లీ ప్రభుత్వ వైఖరిని చెప్పేందుకు అవకాశం ఉంది. ఇలా అఫిడవిట్ వేసే సందర్భంగా...హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తితో విచారణ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. గురువారం ఆయన శాసనసభలోని తన చాంబర్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. టీఎసపీఎస్సీ విషయంలో ఇప్పుడున్న కమిటీతో నియామకాల ప్రక్రియనుముందుకు తీసుకెళ్తే ఉద్యోగార్థులకు నమ్మకం ఉండదని, అందుకే కమిషన్ చైర్మన్, సభ్యులతో సహా కొత్త వారిని నియమించి.. ఉద్యోగాల భర్తీ, పరీక్షల నిర్వహణ చేపడతామన్నారు. మంత్రులతో చర్చించి అన్ని శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయిస్తామని తెలిపారు.

**సొంత కారు.. పాత కాన్వాయే**

ముఖ్యమంత్రి అయ్యాక కూడా తన సొంత కారులోనే వెళ్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ముఖ్యమంత్రి వాడిన కాన్వాయ్‌నే ఇప్పుడు తాను కూడా ఉపయోగిస్తున్నానన్నారు. కొత్త కాన్వాయ్‌ను కొనుగోలు చేస్తామని అధికారులు అడిగినా వద్దని

వివరాలు 2లో..

# కరాచీ బేకరీ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం



## 15 మంది కార్మికులకు తీవ్ర గాయాలు

## వారిలో ఐదుగురి పరిస్థితి విషమం

## గగన్ పహాడ్ పారిశ్రామికవాడలో ఘటన

సీకే న్యూస్ హైదరాబాద్ : అది హైదరాబాద్‌లోని ప్రముఖ బేకరీకి చెందిన గోదాం. అక్కడి కిచెన్‌లో తయారైన తినుబండారాలు నగరంలోని ఆ బేకరీకి చెందిన అన్ని బ్రాంచ్‌లకు సరఫరా అవుతాయి. గురువారం ఆ కిచెన్‌లో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడ పనిచేస్తున్న కార్మికులు అప్రమత్తమయ్యేలోపే అగ్నికీలలు అందరినీ చుట్టుముట్టాయి. దీంతో 15 మందికి తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. అందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది.

వివరాలు 2లో..




# జీఎస్‌డీపీలో రాష్ట్రానికి 8వ స్థానం

- జీఎస్‌డీపీ రూ.13.13 లక్షల కోట్లు
- దేశంలో రాష్ట్రానికి ఎనిమిదో స్థానం
- జాతీయ సగటు కంటే ఎక్కువ వృద్ధిరేటు
- రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.3,12,398
- మూడో స్థానంలో తెలంగాణ రాష్ట్రం
- రంగారెడ్డి జిల్లా టాప్, వికారాబాద్ లాస్ట్
- ప్రణాళిక శాఖ 2022-23 నివేదిక విడుదల

సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం ఆర్థిక వృద్ధిలో దూసుకుపోందని ప్రభుత్వం తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన వృద్ధి సాధించిందని పేర్కొంది. ప్రాథమిక అంచనాల మేరకు 'రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి(జీఎసడీపీ)' రూ.13,13,391 కోట్లుగా ఉందని వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళిక శాఖ పరిధిలోని 'అర్థ గణాంక సంచాలకుల' కార్యాలయం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 2022-23 సంవత్సరపు నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక పుస్తకాలను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఈ నెల 12న విడుదల చేశారు. ప్రస్తుత ధరల వద్ద జీఎసడీపీ రూ.13,13,391 కోట్లుగా నమోదైంది. స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) వృద్ధి 16.1 శాతం కాగా,


వివరాలు 2లో..

# రుషికొండ తవ్వకాలపై ఏపీ హైకోర్టులో విచారణ

- రుషికొండ తవ్వకాలు నిబంధనలకు విరుద్ధమంటూ పిటిషన్
- ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విశాఖ జనసేన కార్పొరేటర్ మూర్తి
- రుషికొండ తవ్వకాలపై నేడు కేంద్ర బృందం పరిశీలన
- ఉల్లంఘనల ఆధారాలను కేంద్ర బృందానికి పంపాలన్న హైకోర్టు

విశాఖలోని రుషికొండపై నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు, నిర్మాణాలు జరుపుతున్నారంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్ పై నేడు ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. రుషికొండపై అన్ని అంశాలను కేంద్ర బృందం పరిశీలించేలా ఆదేశాలు ఇవ్వాలని 'జనసేన' మూర్తి తన పిటిషన్ లో కోరారు. విచారణ సందర్భంగా... రుషికొండపై అక్రమంగా బోర్లు వేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొండపై తవ్విన గ్రావెల్ ను సముద్ర తీరంలో పడేశారని ఆరోపించారు.

వివరాలు 2లో..



# 100 ఎకరాల్లో కొత్త హైకోర్టు

## రాజేంద్రనగర్ సమీపంలో భూ కేటాయింపు



- జనవరిలో నిర్మాణానికి శంకుస్థాపన..
- ఏర్పాట్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- పాత భవనాన్ని ఆధునికీకరిస్తామని హామీ..
- సిటీ లేదా ఇతర కోర్టులకు ఇచ్చే ఛాన్స్

వివరాలు 2లో..

# హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా ఆమ్రపాలి

- కొందరి బదిలీ.. మరికొందరికి అదనపు బాధ్యతలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి ఓఎస్డీగా కృష్ణ భాస్కర్ నియామకం
- వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా మంత్రి శ్రీధర్ బాబు భార్య



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత అధికారుల బదిలీలు కొనసా గుతున్నాయి. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు అధికారులను బదిలీ చేసింది... మరికొందరికి అదనపు బాధ్యతలు అప్పగి స్తూ నిర్ణయం తీసుకుంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓఎస్డీగా కృష్ణ భాస్కర్‌ను నియమించింది.

వివరాలు 2లో..

# కొత్త కాన్వాయ్ కొనను..
# సొంత కారే వాడుతున్నా

- మొదటి పేజీ తరువాయి

చెప్పానన్నారు. బుల్లెట్ ప్రూఫ్ కారునే ఉపయోగించాలని భద్రతాధికారులు చెప్పడంతో.. తన సొంత కారుకే బుల్లెట్ ప్రూఫ్ స్టిక్కరింగ్ చేయాల్సిందిగా చెప్పినట్లు తెలిపారు. కొత్త బుల్లెట్ ప్రూఫ్ కాన్వాయ్ కొనాలంటే మళ్లీ రూ.50 కోట్లు ఖర్చువుతుందని, తాము ఒక్క పైసా కూడా వృథా చేయబోమని అన్నారు. అసలు గతం నుంచి ఉన్న కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను కూడా తగ్గించాలని నిర్ణయించానన్నారు. ఇటీవల సీఎం అయ్యాక ఢిల్లీ వెళ్తే.. అక్కడ తెలంగాణ భవన్ నుంచి భోజనం వచ్చిందని ఇంట్లోని వంటమనిషి చెప్పడంతో.. అతణ్ని పని మానేయాల్సి వస్తుందని హెచ్చరించానన్నారు. తాను తన సొంత భోజనమే తింటానని, అతడే వంట చేయాలని, ప్రొటోకాల్ వద్దని అన్నారు.

**ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో అతిథి విడిది భవనం**

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్‌హెచ్ఆర్డీసీ)లో ఒకవైపు ఖాళీగా ఉన్న స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అక్కడ ఖాళీగా ఉన్న ఒకటిన్నర ఎకరాల స్థలంలో అతిథి భవనం లాంటిది నిర్మిస్తామన్నారు. మంత్రివర్గంలోని సభ్యులకు, ఐఏఎస్, ఐపీఎసలకు వారి కుటుంబసభ్యులతో కలిసి లంచ్, డిన్నర్ లాంటివి ఇచ్చేందుకు, అదే సమయంలో ఎవరైనా ముఖ్యమైన సందర్శకులు వచ్చినప్పుడు వారిని కలిసేందుకు ఆ అతిథి భవనాన్ని ఉపయోగిస్తామని చెప్పారు. అక్కడ ఉన్న ఖాళీ స్థలంలో ఒక ఆట మైదానాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అయితే వీటిలోకి వెళ్లేందుకు ఒక ప్రత్యేక గేటును పెడతామన్నారు. మరోవైపు ప్రగతి భవన్‌కు ఇప్పటికే పేరు మార్చి మహాత్మా పూలే పేరు పెట్టామని, అక్కడ ఒక మందిరంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, గత సీఎం కేసీఆర్ ఉన్న భవనాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటాయించామని వివరించారు. ఇంకా అక్కడ ఇంకో భవనం, మరో రెండు పాత భవనాలు కూడా ఉన్నాయన్నారు. ఒక భవనాన్ని సీఎం క్యాంప్ కార్యాలయంగా ఉపయోగిస్తామని, రెండు పాత భవనాల్లో ఒకదానిలో గతంలో సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆ తర్వాత ముఖ్యమంత్రులు ఉండేవారని..
దానిని ఇప్పుడు ఒక మంత్రికి కేటాయించడమో, ఎవరైనా అతిథులు వస్తే ఉండేందుకు గెస్ట్‌హౌసగా ఉపయోగించడమో చేస్తామన్నారు. ఖాళీగా ఉన్న మరో భవనంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కిల్ డెవల్‌పమెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న శాసనసభ భవనాలను సమర్థవంతంగా వినియోగించుకుంటామని, పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో కౌన్సిల్ సమావేశాలు, ప్రస్తుతం అసెంబ్లీ భవనంలోనే శాసనసభను నిర్వహిస్తామని తెలిపారు. కొత్తగా ఎలాంటి భవనాలూ నిర్మించబోమని స్పష్టం చేశారు. అయితే అసెంబ్లీ ప్రాంగణాన్ని పార్లమెంటు తరహాలో తీర్చిదిద్దుతామని, మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి మాట్లాడుకునేందుకు వీలుగా సెంట్రల్ హాల్‌ను ఏర్పాటుచేస్తామని అన్నారు. సెంట్రల్‌హాల్‌లోకి పరిమిత సంఖ్యలో మీడియాకు అనుమతి ఉంటుందన్నారు.

**ఆ మార్గంలో మెట్రోతో నిధుల వృథా..**

మెట్రో రైలు విస్తరణకు రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు మార్గం సరైనదికాదని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందుకే ఎయిర్‌పోర్టు మెట్రోలైన్ రూట్‌ను మార్చబోతున్నామని, పాతబస్తీ ప్రాంతం మీదుగా ఎయిర్‌పోర్టుకు తక్కువ దూరంలో చేరుకోవచ్చని అన్నారు. పాతబస్తీ మీదుగా విమానాశ్రయానికి 25 కిలోమీటర్లేనని, అదే రాయదుర్గం నుంచి అయితే 50కిలోమీటర్లు అవుతుందని తెలిపారు. దూరం పెరగడం వల్ల నిధులు వృథా అవుతాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ మెట్రో ప్రణాళిక ఇవ్వాలని ఆదేశించామన్నారు. ఇక గత ప్రభుత్వం వ్యవసాయానికి కరెంటు 12, 13 గంటలకు మించి ఇవ్వలేదని చెప్పారు. ఈ అంశంపై అందరితో చర్చించి సమయం వచ్చినపుడు శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానంతో మాట్లాడిన తరువాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు సొసైటీకి భూమి అప్పగించాలని కోరగా.. ఈ అంశంపై తనకు ఐడియా ఉందని, మంత్రులతో కూడా మాట్లాడి విషయం చెబుతానన్నారు. ఇక రాష్ట్రంలో ఇప్పటికే 54 కార్పొరేషన్ల చైర్మన్లను తొలగిస్తూ ఉత్తర్వులిచ్చామని, మరో ఇద్దరు చైర్మన్‌లు మిగిలిపోయారని, వారినీ తొలగిస్తూ ఉత్తర్వులిస్తామని అన్నారు.

**నిజాయితీ ఉన్న వారికే కీలక పోస్టింగ్‌లు..**

సీఎంవోలో అధికారులకు పోస్టింగ్‌లు, కమిషనర్లుగా ఐపీఎసల నియామకం విషయంలో వారి ఇంటెగ్రిటీ, నిజాయితీలనే చూశామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వారెవరూ తనను కలిసి పోస్టింగ్‌లు ఇవ్వాలని అడగలేదని, అన్నీ పరిశీలించాక తామే నిర్ణయించామని తెలిపారు. అధికారుల బదిలీలు ఉంటాయని, కానీ వారి వెంటపడేది లేదని చెప్పారు. మీడియా ఆధారాలతో కూడిన వార్తలను ప్రసారం చేస్తే తమకు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. ధరణి విషయంలో తొలుత అధికారులు చెప్పేదంతా పూర్తిగా విన్నామని, తర్వాత ఆ విధానంలో ఉన్న 33 మాడ్యూల్స్‌పైనా ప్రశ్నలు వేశామని తెలిపారు. వాటిలో కొన్నింటికి సమాధానాలు వచ్చాయని, కొన్నింటికి రాలేదని అన్నారు. అందుకే వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించామని, మరోసారి దీనిపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

**అధిష్ఠానంతో మాట్లాడాకే విస్తరణపై నిర్ణయం..**

మంత్రులందరికీ మంచి శాఖలే వచ్చాయన్న సంతృప్తి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. అందరికీ కీలకమైన శాఖలే దక్కాయన్నారు. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడుంటుందని అడగ్గా...అధిష్ఠానంతో మాట్లాడాకే ఆ విషయం చెప్పగలనన్నారు.

**టీహబ్, టీవర్క్సలను ఇంతకన్నా గొప్పగా నిర్వహిస్తాం..**

టీహబ్, టీ వర్క్సలను ఇప్పుడున్న దానికంటే బ్రహ్మాండంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పుడున్న వారి కంటే సమలను నియమిస్తామన్నారు. టీహబ్‌ను గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కార్యకలాపాలు, నిరుద్యోగులతో ఇంటర్వ్యూ కోసం ఉపయోగించారుగా అన్న ప్రశ్నకు...ఆ విషయంలోకి వెళ్తే రాజకీయం అవుతుందని, పగ సాధించేందుకు మాట్లాడుతున్నామని అనుకుంటారని, పగ, ప్రతీకారాలు తమకు లేవన్నారు. వ్యవస్థలను మరింత మెరుగ్గా నడిపించే వ్యూహాలు, పద్ధతులు మాత్రం తమ దగ్గర ఉన్నాయన్నారు.

**పదేళ్ల తరువాత.. మళ్లీ ఇపుడే..**

వాస్తవానికి అసెంబ్లీ సమావేశాల సమయంలో ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అక్కడున్న విలేకరులతో మాట్లాడడం సర్వసాధారణం. అంతేకాదు ఉదయం, సాయంత్రం సమావేశాల్లో ఏ రకమైన అంశాలపై చర్చించనున్నారనే విషయాలను వారు జర్నలిస్టులతో పంచుకునేవారు. ఉమ్మడి ఏపీలో ఈ విధానం అమలులో ఉండేది. ఎన్టీఆర్, చంద్రబాబు, వైయస్సార్, కిరణ్‌కుమార్‌రెడ్డిలు సీఎంలుగా ఉన్నప్పుడు జర్నలిస్టులతో మాట్లాడడంతో పాటు పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించేవారు. కానీ తెలంగాణ ఏర్పాటైన తరువాత నుంచి గత పదేళ్లలో రాష్ట్ర అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన సందర్భాలు లేకపోవడం గమనార్హం. అంతేకాదు.. సీఎం చాంబర్ వైపు వెళ్లేందుకు కూడా కట్టుదిట్టమైన సెక్యూరిటీ ఉండేది. దీంతో సీఎం సైతం విలేకరులతో మాట్లాడేందుకు సమయం ఇవ్వకపోవడంతో అసెంబ్లీ సమావేశాల సమయంలో ఇష్టాగోష్ఠి సంప్రదాయానికి స్వస్తి పలికినట్టైంది. కానీ తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఈ సంప్రదాయాన్ని తెరమీదకు తెచ్చింది. సీఎం రేవంత్ అసెంబ్లీలోని తన చాంబర్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడడమే కాకుండా, ఆయనను కలిసేందుకు వచ్చిన పలువురు ముఖ్యులు, సందర్శకులను కూడా కలుస్తున్నారు.

# జీఎస్‌డీపీలో రాష్ట్రానికి 8వ స్థానం

- మొదటి పేజీ తరువాయి

జీఎసడీపీ వృద్ధి 16.3 శాతమని, అంటే... జాతీయ సగటు కంటే రాష్ట్ర వృద్ధి రేటు 0.2 శాతం ఎక్కువని తెలిపింది. ఈ లెక్కన ఆయా రాష్ట్రాల జీఎసడీపీల జాబితాలో తెలంగాణ రాష్ట్రం.. దేశంలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. 2011-12లో తెలంగాణ జీఎసడీపీ రూ.3,59,434 కోట్లు ఉండగా, అప్పుడు జీడీపీలో రాష్ట్ర వాటా 4.1 శాతం. కానీ, 2022-23లో రాష్ట్ర వాటా జీడీపీలో 4.8 శాతంగా నమోదైంది. ఈ వాటా ఏటేటా పెరుగుతూ వస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం సమయంలో జీడీపీలో తెలంగాణ వాటా 4ృఉండగా.. ఇప్పుడది 0.8ృ పెరిగిందని నివేదిక వివరించింది. ప్రాథమిక, ద్వితీయ రంగాల కంటే తృతీయ రంగమే జీఎసడీపీకి బాగా ఊతమిచ్చింది. ఈ సెక్టార్‌లోని హొటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, నిల్వలు, కమ్యూనికేషన్లు, ఆర్థిక సేవలు, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసెస్ వంటి ద్వారా అత్యధికంగా రూ.7,63,358 కోట్లు సమకూరాయని తెలిపింది. ప్రాథమిక రంగంలోని వ్యవసాయాధారిత సేవల ద్వారా రూ.2,40,271 కోట్లు, మాన్యుఫ్యాక్చరింగ్, విద్యుత్తు, గ్యాస్, నిర్మాణాలు వంటి ద్వితీయ రంగం ద్వారా రూ.2,10,494 కోట్లు సమకూరాయి. ఇలా 3 రంగాల ద్వారా మొత్తం రూ.13,13,391 కోట్ల జీఎసడీపీ నమోదవుతోందని నివేదిక వివరించింది.

**దేశ తలసరి ఆదాయం కంటే రాష్ట్ర పర్ క్యాపిటా ఎక్కువే**

తలసరి ఆదాయంలోనూ తెలంగాణ గణనీయమైన స్థానం లో ఉందని ప్రణాళిక శాఖ నివేదిక పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్రాథమిక అంచనాల ప్రకారం.. రాష్ట్ర తలసరి ఆదాయం ప్రస్తుత ధరల వద్ద 3,12,398గా ఉందని తెలిపింది. అదే జాతీయ తలసరి ఆదాయం రూ.1,72,276 అని వెల్లడించింది. అంటే రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,40,122 ఎక్కువ అని చెప్పడం గమనార్హం. తలసరి ఆదాయంలో పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే.. దేశంలోనే తెలంగాణ అగ్ర భాగాన ఉంది. చిన్న రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకుంటే మూడో స్థానంలో నిలుస్తోంది. జిల్లాల వారీగా చూస్తే.. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయంలో అగ్ర స్థానంలో ఉంది. ఈ జిల్లా తలసరి ఆదాయం రూ.8,15,996 కాగా, ఆ తర్వాతి స్థానంలో రూ.4,03,214తో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. సంగారెడ్డి పర్ క్యాపిటా రూ.3,08,166, మేడ్చల్-మల్కాజిగిరి 2,58,040, యాదాద్రి తలసరి ఆదాయం రూ.2,47,184గా ఉంది. అథమంగా 1,55,525 తలసరి ఆదాయంతో వికారాబాద్ జిల్లా చిట్టచివరి స్థానంలో ఉండగా.. హనుమకొండ జిల్లా రూ.1,56,079తో కింది నుంచి రెండో స్థానంలో నిలిచింది.

# కరాచీ బేకరీ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని గగన్ పహాడ్ పారిశ్రామికవాడలో గల కరాచీ బేకరీ గోడౌన్‌లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. బాధితులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో కరాచీ బేకరీ నిర్వాహకులు కొన్నేళ్ల క్రితం గోడౌన్ ఏర్పాటు చేశారు. అందులోనే కిచెన్ నడుపుతూ కేక్‌లు, తినుబండారాలను తయారు చేస్తున్నారు. అక్కడి నుంచి జంట నగరాల్లోని బ్రాంచ్‌లు, దుకాణాలకు ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నారు. ఈ గోడౌన్‌లో యూపీ, రాజస్థాన్, బిహార్‌కు చెందిన కార్మికులు పనిచేస్తున్నారు. గోడౌన్ బయట ఏర్పాటు చేసిన సిలిండర్ల నుంచి పైప్‌లైన్ ద్వారా వచ్చే గ్యాస్‌తో పెద్ద పెద్ద బట్టీల్లో వివిధ రకాల స్వీట్లు, తినుబండారాలను తయారు చేస్తుంటారు. గురువారం అనూహ్యంగా గ్యాస్ పైప్‌లైన్ పగిలిపోయి మంటలు చెలరేగాయి. మంటలు అంటుకోవడంతో అందులో పనిచేస్తున్న 15 మందికి గాయాలయ్యాయి. వారు ధరించిన దుస్తులతో పాటు కాళ్లు, చేతులు, ముఖం ఇతర భాగాలు కాలిపోయాయి. వెంటనే మిగతా సిబ్బంది బయటకు పరుగులు తీసి గ్యాస్ సరఫరాను నిలిపివేయడంతో మంటలు కొంతమేర తగ్గాయి. అనంతరం నీళ్లు చల్లడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు 108 అంబులెన్సులను రప్పించి క్షతగాత్రులను శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. దీంతో తీవ్ర గాయాలైన 12 మందిని మెరుగైన చికిత్స కోసం కంచన్‌బాగ్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అందులో ఒకరికి 80 శాతం, ఇద్దరికి 60 శాతంపైగా, ఇద్దరికి 50 శాతం కంటే ఎక్కువగా శరీరం కాలిపోయింది. ఈ ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 100 ఎకరాల్లో కొత్త హైకోర్టు

హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి జనవరిలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ పరిధిలోని ప్రేమావతిపేట సర్వే నంబరు 41, 42, 43, 44లలో 100 ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో నూతన హైకోర్టు భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, ప్రభుత్వ ముఖ్య అధికారులతో హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో గురువారం సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవనాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను చీఫ్ జస్టిస్, న్యాయవాదులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. హైకోర్టు భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అదే విధంగా కొత్త జిల్లాల్లో కోర్టు కాంప్లెక్స్‌ల నిర్మాణానికి చొరవ చూపాలని చీఫ్ జస్టిస్, న్యాయవాదులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న హైకోర్టు భవనాన్ని ఆధునికీకరించి సిటీ కోర్టుకు లేదా ఇతర కోర్టు భవనాలకు వినియోగించుకునేలా చూస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వైపు వెళ్తుండగా బుద్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ప్రభుత్వం హైకోర్టు నిర్మాణానికి గుర్తించిన భూమి ఉంది. ఇక్కడ వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు చెందిన స్థలాలు ఉన్నాయి. ఇందులో ఉద్యోగుల క్వార్టర్లు, ఖాళీ భూములే ఎక్కువగా ఉన్నాయి. ఈ స్థలాల గురించి ఉన్నతాధికారులు రెవెన్యూ అధికారులతో మాట్లాడినట్లు సమాచారం.

# రుషికొండ తవ్వకాలపై ఏపీ హైకోర్టులో విచారణ

- మొదటి పేజీ తరువాయి


రుషికొండపై నిర్మాణాలను ఇవాళ కేంద్ర బృందం పరిశీలిస్తోందని వివరించారు. అందుకు జడ్జి స్పందిస్తూ, ఉల్లంఘనల ఫొటోలను కేంద్ర బృందానికి పంపాలని పిటిషనర్‌ను ఆదేశించారు. రుషికొండపై నిర్మాణాలు జరుగుతున్నాయన్న పిటిషన్లపై ఇటీవల విచారణ చేపట్టిన హైకోర్టు... పరిశీలన జరిపి నివేదిక అందించాలంటూ కేంద్ర పర్యావరణ, అటవీశాఖలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల ప్రత్యేక బృందం ఏర్పాటైంది.

# హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఆమ్రపాలి

- మొదటి పేజీ తరువాయి

ఇంధన శాఖ కార్యదర్శిగా అలీ ముర్తుజా రిజ్వీని నియమించింది.ట్రాన్స్‌కో, జెన్‌కోగా రిజ్వీకి అదనపు బాధ్యతలు అప్పగించింది. హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలికి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం... మూసీ అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఆదేశాలు జారీ చేసింది.మంత్రి శ్రీధర్ బాబు భార్య, ఐఏఎస్ శైలజా రామయ్యర్‌ను వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. ట్రాన్స్ కో ఎండీగా సందీప్ కుమార్ ఝా, దక్షిణ డిస్కమ్ సీఎండీగా ముషారఫ్ అలీ, ఉత్తర డిస్కమ్ సీఎండీగా కర్ణాటి వరుణ్ రెడ్డి, వ్యవసాయ శాఖ బి.గోపికి బాధ్యతలు అప్పగించారు.

# సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల బంద్.. రైతుల పరిస్థితి ఏంటి..?



ఈసారి నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల లేదని ప్రాజెక్టు సీఈ అజయ్ కుమార్ చెప్పారు. ఉన్న నీరు కేవలం తాగునీటి అవసరాలకే ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. సాగర్ ఆయకట్టులో రబీ సీజన్ క్రాప్ హాలీడే ఉన్న విషయాన్ని రైతులందరూ గమనించాలని ముందే హెచ్చరించారు. చాలా రోజుల నుంచి నీళ్లు లేక నాగార్జునసాగర్?ఎడమ ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. శ్రీశైలం నుంచి ఇన్?ఫ్లో లేకపోవడంతో రిజర్వాయర్? వెలవెలబోతోంది. గతేడాది నైరుతి రుతు పవనాల ప్రభావంతో జూన్?, జూలై నెలల్లో కృష్ణా బేసిన్?లో భారీ వర్షాలు కురిశాయి. తెలంగాణ, ఏపీలో కలిపి సాగర్?ఎడమకాలువ ఆయకట్టు సాగు విస్తీర్ణం 1 0.37 లక్షల ఎకరాలు. దీంట్లో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలో 6.62 లక్షల ఎకరాల పారకం ఉంది. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కలిపి మరో 3.75 లక్షల ఎకరాలు సాగవుతోంది.

# గెలుపోటములు సహజమే

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం
- కొల్లాపూర్ ప్రజల తీర్పును అంగీకరించిన మాజీ ఎమ్మెల్యే
- ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న ప్రజల పక్షం లోనే ఉంటాం
- పర్యాటకం మీ చేతుల్లోనే ఉంది కొల్లాపూర్ ను అభివృద్ధి చేయండి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు
- కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



సీ కే న్యూస్ ప్రతినిధి / కొల్లాపూర్ :కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎలక్షన్ సమయంలో ప్రజలు ఇచ్చిన తీర్పులో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఓటమికి గురయ్యారన్న విషయం తెలిసిందే గురువారం ఆయన కొల్లాపూర్ నియోజకవర్గం లో ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల తీర్పును నేను గౌరవిస్తున్నానని ఆయన విలేకరుల మాట్లాడడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు అండగా ఉండి నాకు మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అంటూ గతంలో కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఏలాంటి కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చిన అండగా ఉన్నాను కరోనా సమయంలో ఎంత కష్టం వచ్చినా నియోజకవర్గ ప్రజల వెంటే ఉన్నాను అనీ ఆయన ప్రెస్మీట్లో ఉన్న కార్యకర్తలకు మరోసారి గుర్తు చేశారు మీరు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటూ కొల్లాపూర్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు ఉంచాననీ ఆయన వారికి మరోసారి గుర్తు చేశారు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజల చిరకాల స్వప్నం సోమశిల సిద్దేశ్వర బ్రిడ్జి జాతీయ రహదారి , హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల , పాలిటెక్నిక్ కళాశాల, బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, కోడేరు , పాన్ గల్, వీపన గండ్ల మండల కేంద్రాలలో సి సి రోడ్లు నిర్మాణాలు పూర్తి చేసాము అని ఆయన అన్నారు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ తన మన అని తేడా లేకుండా ఆరోగ్యం బాలేకుండా ఉన్న కుటుంబాలకు అండగా ఉంటూ దాదాపు 15 కోట్ల రూపాయలను సీ ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓసి రూపం లో అండగా ఉన్నాననీ ఆయన మాట్లాడుతూ అన్నారు రైతులకు సాగునీటి విషయంలో సింగోటం గోపాల్దిన్నె , బాచారం హై లెవెల్ కెనాల్ , రామన్న గట్టు , మల్లేశ్వరం లిఫ్ట్ , పసుపుల బ్రాంచ్ కెనాల్ వైండనింగ్ , జిల్దార్ తిప్ప , మంజూరు చేశామని ఇప్పుడున్న నాయకులు పనులు పూర్తి చేయాలని అన్నారు అనంతరం ప్రజా తీర్పును గౌరవిస్తూ గెలిచిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన బీరం హర్షవర్ధన్ రెడ్డి ఈ మీడియా సమావేశంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై డేంజర్ బెల్

- వాహనదారులకు యమపాషాలుగా ప్రధాన రహదారి కి ఇరువైపుల కంకర కుప్పలు
- కాసుల కక్కుర్తి తో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం



సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్ .డిసెంబర్ 14.ములుగు జిల్లా వెంకటాపురం మండలం కుక్కతోగు వాగు ప్రధాన రహదారికి ఇరువైపులా కాంట్రాక్టర్ కాసుల కక్కుర్తి తో ఇష్టారాజ్యంగా కంకర కుప్పలు పోయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే ప్రమాదకర మలుపు కావడం, కంకర అంత రోడ్డుపైనే చిందరవందరంగా పడి ఉండడంతో వాహనాలు స్కిడ్ అయ్యి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా కంకర కుప్పలు పోయడమే కాకుండా ఎవరికి చెప్తారో చెప్పుకోండి అంటూ.. ప్రజల, వాహనదారుల అవస్థలు పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి వాహనదారులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## తండ్రీ, కొడుకుల ఆత్మహత్యా యత్నం.

వ్యవసాయ భూమి కోల్పోతామన్న ఆందోళనతో.



సీకె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.తండ్రి, కొడుకులు ఆత్మహత్య యత్నం చేసిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామం సోమ్లా నాయక్ తండాకు చెందిన తండ్రి బానోతు మీటు, కొడుకు బానోతు కృష్ణ అనే రైతులు కలుపు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వియ్యం బంజర్ ఎన్ఎస్పి కాలువ వద్ద రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో వరి పంట వేశారు. వారి పొలం ప్రభుత్వ భూమి ఉందని కొందరు అయ్యప్ప స్వాములు గుడి కడతామని ఫ్లెక్సీలు కట్టేందుకు ప్రయత్నించారు. ఇది మా భూమిని గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూమి మీదే ఆధారపడి మా కుటుంబం బతుకుతున్నామని సర్వే చేసి మా భూమి మాకు చూపించి ప్రభుత్వ భూమి ఉంటే మాకు సంబంధం లేదని తండ్రి కొడుకులు స్వాములతో చెప్పారని తెలిపారు. అయ్యప్ప స్వాములు సమయం లేదని ఇప్పుడే మేము ఫ్లెక్సీలు, జెండాలు పాత తామని చెప్పి ఫ్లెక్సీలు పెట్టడంతో తమ భూమిని కోల్పోతామన్న మనోవేదనకు గురై మనస్థాపం చెంది తండ్రి మీటు, కొడుకు కృష్ణ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొడుకు కృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించారు.

## పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా చూడాలి -మల్లూరు.

- నాయుడును సత్కరించిన డి.ఏమ్.ఏ



సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక మదర్ థెరిస్సా విద్యా సంస్థల చైర్మన్ నాయుడు వెంకటేశ్వరరావు ను ఖమ్మం జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రెస్మా) ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైన%శీ%దున డిజిటల్ మీడియా అసోసియేషన్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మల్లూరు చంద్రశేఖర్,బెజవాడ సాయి శేషు లు శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మల్లూరు మాట్లాడుతూ పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఏమ్.ఏ. కోశాధికారి ఏమ్.డి. ఫజల్,వేంసూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిన్నెర వెంకటరమణ,ప్రచార కార్యదర్శి అంబోజు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 11 అసెంబ్లీ సమావేశంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 14:నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరుకున్నారు..గురువారం రోజు అసెంబ్లీ సమావేశాల్లో అలేరు నియోజకవర్గ శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య హాజరయ్యారు.ప్రొటెం స్పీకర్ గా ఉన్న అక్బరుద్దీన్ ఒవైసీ అధ్యక్షతన ఏకగ్రీవంగా నూతన మూడవ అసెంబ్లీ స్పీకర్ గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..క్రమశిక్షణ కు మారుపేరుగా ఎన్ఎస్ యూ ఐ,యూత్ నాయకుడిగా,ఎమ్మెల్యే మంత్రిగా సుదీర్ఘ అనుభవం కలిగి గురువారం రోజున అసెంబ్లీ స్పీకర్ గా నియామకం కావడం శుభ దినం అని తెలిపి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి అభినందనలు తెలిపారు.ఆలేరు నియోజకవర్గ ప్రజలల పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లావేళలా ఉండాలని కోరారు.తల్లి సోనియా గాంధీ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల కోసం పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు చేర్చేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలియజేసారు.మా సమస్యలను అసెంబ్లీ లో చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.బడుగు బలహీన వర్గం నుండి ఈస్థాయి కి చేరుకున్నందుకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధికార, ప్రతిపక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇసుక మట్టి ఆఫీయా పై అధికారులు తమ కొరడ జులిపించినారు .

సత్తుపల్లి ,వెంసూరు మండలలో బండ్లు పట్టివేత.







సీకే న్యూస్ సత్తుపల్లి మేజర్,మునీర్ .డిసెంబర్ 14.
గ్రామాలలో ఇష్టారాజ్యంగా మట్టి , ఇసుక మాఫియా గ్యాంగ్ లు రెచ్చిపోతున్న నేపథ్యంలో బుధవారం నాడు అధికారులు తమ జులును విదిలించి మాఫియా పై కోరడ జులిపించినారు. సత్తుపల్లి , వేంసూర్ మండలాలలో దాడులు చేసి మట్టి ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలను ,మాఫియా పై కేసులను నమోదు చేశారు. ఈ క్రమంలో వేంసూరు మండలం దుద్దిపూడి గ్రామం తమ్మిలేరు కాలువ నుంచి ఇసుకను అక్రమ రవాణా చేస్తుండగా 2 ట్రాక్టర్లను ,సత్తుపల్లి మండల తుంబూరు గ్రామం లో ఇసుక రవాణా చేసే 2 ట్రాక్టర్లను, కొమ్మేపల్లి లో అక్రమ మట్టి రవాణా చేసే 2 లారీలు 1 హిటాచి ప్రోక్లైన్ ను అధికారులు సీజ్ చేసి కేసులను నమోదు చేయడం జరిగింది.గత ప్రభుత్వ నేతల అండదండలను చూసుకొని ఇష్టారాజ్యంగా రెచ్చిపోయి మట్టి ఇసుక మాఫియా పగలు రాత్రి తేడా లేకుండా అక్రమ రవాణా చేసి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదే క్రమంలో తాము ఎన్నిసార్లు కంప్లైంట్ లు చేస్తున్నా ప్రభుత్వం మాది నేతలు మా పక్షాన ఉన్నారని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా మట్టి మాఫియా రేచ్చిపోయిందని ఇప్పటికైనా అధికారులు మాఫియా పై కొరడా చిలిపించడంతో గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బ్రిలియంట్ స్కూల్ లో వెజిటబుల్ డే



సీకే న్యూస్ ఆత్మకూర్ రిపోర్టర్ అజీజ్ : బ్రిలియంట్ స్కూల్ లో వెజిటబుల్ డే నిర్వహించారు విధ్యార్థుల వివిధ రకాల కూరగాయలు ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాజీ జెడ్పీటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు అన్నిరకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఊ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ఉపాధ్యక్షులు వైష్ణవి, విజయలక్ష్మి, రజిత, నాగలక్ష్మి, లావణ్య, అశ్విని, సూర్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ గా సామల ధర్మరాజు



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 14 : గురువారం రోజున రాష్ట్ర ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ గా సామల ధర్మరాజు ని నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చైర్మన్ గా నియమించిన సామల ధర్మరాజు రాష్ట్ర అధ్యక్షులు కు కృతజ్ఞతలు తెలుపుతూ తనకు ఇచ్చిన బాధ్యత సక్రమంగా నిర్వహిస్తా అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ముదిరాజ్ సంఘమ్ అధ్యక్షులు రాంచందర్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షులు బండారు నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా జానికి రాములుతదితరులు పాల్గున్నారు.

## తగ్గుముఖం పట్టిన ఓపి విభాగం

సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 14:ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఓపి విభాగంలో రోగుల సంఖ్య కొద్దిగా సగ్గుముఖం పట్టింది. వాతావరణం మార్పు కారణంగా గతి 10 రోజుల నుంచి ఓపి విభాగంలో రోజుకు 300 నుండి 400 వరకు పెరిగిన రోగుల సంఖ్య నిన్నటి నుండి కొద్దిగా తగ్గుముఖం పట్టిందని వైద్యాధికారులు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

# ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ..

# గవర్నర్ ప్రసంగానికి ఆమోదం



**సికె న్యూస్ ప్రతినిధి,హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ భేటీ ముగిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి ఆమోదం లభించింది..

శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ (Tamilisai Soundararajan) ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగంలో ఉండాల్సిన అంశాలపై కేబినెట్ భేటీలో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి ప్రసంగం కావడంతో ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనే దానిపై సుమారు గంటన్నరపాటు చర్చ జరిగింది..

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎలాంటి పరిస్థితిలో ఉంది.. రానున్న రోజుల్లో ఎలా ఉండబోతోందనే అంశాలతో గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని ప్రభుత్వం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. మిగతా నాలుగు గ్యారంటీల అమలుపై మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అనంతరం గవర్నర్ ప్రసంగాన్ని ఆమోదిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది..

## మండలం పరిధిలోని వర్తకులు వ్యాపారస్తులు మరియు ముఖ్యమైన నేతల సహకారం

- ఆలుబాక లో సిర్పిఎఫ్ క్యాంపు కార్యాలయం నందు గెస్ట్ హౌస్ ప్రారంభించిన ములుగు జిల్లా గౌస్ ఆలం ఎస్.పి





**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్ డిసెంబర్ 14.** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం పరిధిలోని వర్తకులు, వ్యాపారస్తులు మరియు ముఖ్యమైన నేతల సహకారంతో మొత్తం 13 లక్షల రూపాయలతో వెంకటాపురం మండలంలోని వెంకటాపురం గ్రామంలో మరియు ఆలుబాకలో నేరాలను నిరోదించటానికి మరియు నిత్యం నేరస్తులపై మరియు ఏరియా పై నిఘా ఉంచటానికి వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన (70) సి.సి కెమెరాలు మరియు (4) ఎన్ పి ఆర్ కెమెరాలను ఏర్పాటు చేయడమైనది ఇట్టి సీసీ కెమెరాలను మరియు ఆలుబాక సిఆర్పిఎఫ్ క్యాంపు నందు నూతన గెస్ట్ హౌస్ ను గౌరవనీయులైన ములుగు జిల్లా ఎస్.పి శ్రీ గౌస్ ఆలం ఐపిఎస్., ఓ.ఎస్.డి శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్., ఎ.ఎస్.పి ఏటూరునాగారం శ్రీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ మరియు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై వెంకటాపురం రేఖ అశోక్ ఎస్ఐ కే తిరుపతి రావు మరియు వాజేడు ఎస్సై వెంకటేశ్వర్ రావు మరియు వెంకటాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఆలుబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది హాజరైనారు. ఇందుమూలంగా ఇట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వెంకటాపురం పోలీస్ వారి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సిపిఐ పార్టీ నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పల్లెర్ల గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మేడి పోషయ్య అనారోగ్యంతో మృతి చెందాడు సిపిఐ పార్టీ గ్రామ శాఖ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ మీ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సోలిపురం లింగారెడ్డి రాములు యాదిరెడ్డి రాములు రవి తదితరులు పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి



**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 14:** పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రుని అక్షింతలు బైక్ ర్యాలీతో ఊరేగింపు



**సీ కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్14:** శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర అయోధ్య నుంచి నేడు భువనగిరి పట్టణానికి పూజిత అక్షతలు వచ్చిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వాగత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు కలశాన్ని ప్రత్యేక వాహనంపై ఊరేగించారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట భాను ప్రసాద్, జిల్లా అధ్యక్షులు పి.రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల గ్యారెంటీలను అమలు చేయాలి



**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత)డిసెంబర్ 14:** ఎన్నికల గ్యారంటీలను అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల జాంగిర్ అన్నారు. గురువారం బోనగిరి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 9.62 లక్షల గృహాలకు ప్రయోజనం

**సీ కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 14:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో 9.62 లక్షల కుటుంబాలు నెలకు 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారు బిల్లులు చెలించల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ఎన్నికల మేనఫెస్టో లో ప్రకటించింది. దీంతో నల్గొండ, సూర్యాపేట, యాదద్రి భువగిరి జిల్లాల్లో 9.62 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరింది.




## ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దామోదర రాజ నరసింహా



**సీ కే న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా నియమితులైన సీలారపు దామోదర్ రాజనర్సింహ గురువారం బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా నియమితులైన సీలారపు దామోదర్ రాజనర్సింహ గురువారం బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలోని రెండవ అంతస్తులో తనకు కేటాయించిన కార్యాలయంలో వేద బ్రహ్మణుల మంత్రోచ్చరణల మధ్య దామోదర్ రాజ నరసింహా సతీమణి పద్మినీ, కూతురు త్రిషతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించారు. ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లపై ఆయన సంతకాలు చేశారు. అనంతరం మంత్రిగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి అందోల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సచివాలయానికి తరలివెళ్లారు.

దామోదర రాజ నరసింహాకు కీలక పదవి నూతన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాలు కప్పిఘనంగా సత్కరించి, పెద్ద సంఖ్యలో నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో ముఖ్యనాయకులు ఎస్.సురేందర్‌గౌడ్, ఎస్.కృష్ణా రెడ్డి, రంగ సురేష్, ఎ.చిట్టిబాబు, రేఖ ప్రవీణ్, డి.శంకర్, హరికృష్ణ గౌడ్, నాగరాజు, దుర్గేష్, చందర్, అల్లె శ్రీకాంత్, డీజీ.వెంకటేశం, సంగమేశ్వర్, శివరాజ్, గజ్జాడ కిషన్, రమేష్ జ్యోషి, రాంరెడ్డి, మాణిక్యంగౌడ్, మన్నె నరేందర్, రాజశేఖర్, రాజిరెడ్డితో టేక్మాల్ మండలానికి చెందిన మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ మండల అధ్యక్షులు మాన్ కిషన్, మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఎల్లంపల్లి సత్యనారాయణ, సర్పని లక్ష్మణ్, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ మజార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే సంగమేశ్వర్ గౌడ్ తో పాటు తదితరులు దామోదర రాజనర్సింహను కలిసిన పెద్ద ఎత్తున అభినందనలు, శుభకాంక్షలను తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జై భవాని యూత్



**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని 32 వ వార్డు తారకరామా నగర్ కు చెందిన గజ్జల బాలకృష్ణ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి మణికంఠ యూత్ జై భవాని యూత్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## హిందూ ముస్లింల ఐకమత్యం చాటిన ముస్లిం సోదరుడు



**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) డిసెంబర్ 14:** భువనగిరి మండలం అనంతారం గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాములకు ఎండి అక్బరుద్దీన్ బిక్ష ఏర్పాటు చేసి హిందూ ముస్లింల ఐక్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దండబోయిన బాలరాజు యాదవ్, గురుస్వాములు సింగిరెడ్డి సుధా మోహన్ రెడ్డి, సల్ల పాండు, బొబ్బల నరేందర్ రెడ్డి, మొగుళ్ళ భాస్కర్ రెడ్డి, పల్లెపాటి నరేందర్, పబ్బాల నరసింహ, గుమ్మల ప్రవీణ్, రాపాక నరేష్ కుమార్,భరత్, శివ,పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డికి సన్మానం



**సీ కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్14:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో ఎప్పుడు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.

# "ఒక్కరోజులో రూ.2.5 లక్షల సంపాదన" అంటూ ఇన్ఫోసిస్ నారాయణమూర్తి పేరిట డీప్ ఫేక్ వీడియోలు

**క్వాంటమ్ ఏఐ టెక్నాలజీ తీసుకు వస్తున్నామంటూ మూర్తి పేరిట వీడియోలు**

**ఎలాన్ మస్క్ తో కలిసి పనిచేస్తున్నట్టు వెల్లడి**

**సోషల్ మీడియాలో డీప్ ఫేక్ వీడియోలు వైరల్**

**ఆపై ఫేస్ బుక్ నుంచి వీడియోల తొలగింపు**



డీప్ ఫేక్ వీడియోలతో ఇబ్బంది పడుతోంది అతివలే కాదు, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి వారు కూడా ఈ నయా టెక్నాలజీ బాధితులే. తాజాగా ఆయన పేరిట రెండు డీప్ ఫేక్ వీడియోలు వైరల్ అవుతున్నాయి. కొత్తగా 'క్వాంటమ్ ఏఐ' అనే టెక్ వేదికను తీసుకువస్తున్నామని, ఈ టెక్నాలజీని ఉపయోగించే వారు తమ మొదటి పని రోజున రూ.2.5 లక్షలు అందుకుంటారని నారాయణమూర్తి చెబుతున్నట్టు ఆ వీడియోల్లో ఉంది. వాటిలో ఒక వీడియోలో... 'క్వాంటమ్ ఏఐ' ప్రాజెక్టు కోసం ఎలాన్ మస్క్ తో కలిసి పనిచేయనున్నామని నారాయణమూర్తి చెప్పడం మరో వీడియోలో చూడొచ్చు. "ఎలాన్ మస్క్ తో కలిసి మేం చేపడుతున్న కొత్త ప్రాజెక్టును మేం ఇవాళ పరిచయం చేస్తున్నాం. 'క్వాంటమ్ ఏఐ' అనేది ప్రపంచంలోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ సాఫ్ట్ వేర్. ఈ టెక్నాలజీని మా బృందం, ఎలాన్ మస్క్ బృందం కలిసి అభివృద్ధి చేశాయి. ఈ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం 94 శాతం సక్సెస్ రేటు నమోదు చేసింది" అంటూ ఆ డీప్ ఫేక్ వీడియోలో ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వివరిస్తున్నట్టుగా ఉంది. సోషల్ మీడియాలో ఈ వీడియోలు బాగా వైరల్ కాగా, అనంతరం ఆ వీడియోలను తొలగించారు. అయితే, ఇవి డీప్ ఫేక్ వీడియోలు అని గుర్తించగలిగేలా... ఆ వీడియోల్లో నారాయణమూర్తి పెదాల కదలికలకు, ఆడియోకు పొంతన కుదరలేదు. డీప్ ఫేక్ వీడియోలను గుర్తించడానికి ముఖ్యంగా లిప్ సింక్ అంశం ఎంతగానో ఉపయోగపడుతుంది. వాస్తవానికి అది నారాయణమూర్తి జులై 7న బెంగళూరులో నిర్వహించిన మనీకంట్రోల్ సదస్సులో మాట్లాడిన వీడియో. దాన్ని డీప్ ఫేక్ టెక్నాలజీతో మార్ఫింగ్ చేసి 'క్వాంటమ్ ఏఐ' సందేశంతో నింపేశారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం.. కోమటిరెడ్డి, కేటీఆర్ సహా పలువురు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం

**ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్**

**అనారోగ్య కారణాలతో సభకు హాజరు కాలేని కేసీఆర్**

**ప్రమాణస్వీకారానికి దూరంగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు**




తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభమైన వెంటనే ఎమ్మెల్యేల చేత ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేసిన వారిలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కేటీఆర్, కడియం శ్రీహరి తదితరులు ఉన్నారు. అనారోగ్య కారణాలతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు హాజరుకాలేదు. అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్ గా ఉంటే తాము ప్రమాణస్వీకారం చేయబోమని బీజేపీ ఎమ్మెల్యేలు ప్రకటించిన సంగతి తెలిసిందే. వారు చెప్పిన విధంగానే ఇప్పుడు కూడా ప్రమాణస్వీకారం చేయలేదు. కొత్త స్పీకర్ ఎన్నికైన తర్వాత వారు ప్రమాణస్వీకారం చేస్తారు.

## హైదరాబాద్ ను వణికిస్తున్న చలిపులి... దారుణంగా పడిపోయిన రాత్రి ఉష్ణోగ్రతలు

**చల్లదనానికి తోడవుతున్న శీతల గాలులు**

**పటాన్ చెరులో 12.4 డిగ్రీలుగా నమోదైన కనిష్ఠ ఉష్ణోగ్రత**

**మరో 3 రోజులు ఉష్ణోగ్రతలు ఇలాగే నమోదవుతాయని అధికారుల హెచ్చరిక**



హైదరాబాద్ నగరవాసులపై చలిపులి పంజా విసిరింది. రాత్రి పూట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో ప్రజలు వణుకుతున్నారు. నగర శివార్లలోని పటాన్ చెరులో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.4 డిగ్రీల సెల్సియస్ గా నమోదయింది. చల్లదనానికి చలిగాలులు కూడా తోడు కావడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. ఉదయం 7 గంటల వరకు రోడ్లపై పొగమంచు కప్పేయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రాజేంద్రనగర్ లో 12.5 డిగ్రీలు, దుండిగల్ లో 18 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో 3 రోజులు ఉష్ణోగ్రతలు ఇలాగే నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## లోక్ సభలో దాడి ఘటనకు సంబంధించి ఎనిమిది మంది భద్రతా సిబ్బందిపై వేటు

**లోక్ సభలో కలర్ గ్యాస్ ను విడుదల చేసిన దుండగులు**

**భద్రతా వైఫల్యంపై దేశ వ్యాప్తంగా కలకలం**

**భద్రతా వైఫల్యంపై పార్లమెంటులో గందరగోళం సృష్టించిన విపక్షాలు**



పార్లమెంటులో నిన్న భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. లోక్ సభలో ఇద్దరు దుండగులు కలకలం రేపారు. జీరో అవర్ సమయంలో పబ్లిక్ గ్యాలరీ నుంచి హౌస్ లోకి దూకిన సాగర్ శర్మ, మరోరంజన్ అనే ఇద్దరు వ్యక్తులు సభలో గందరగోళం సృష్టించారు. వారి వెంట తెచ్చుకున్న డబ్బాల నుంచి కలర్ గ్యాస్ ను విడుదల చేశారు. ఇదే సమయంలో పార్లమెంటు వెలుపల మరో ఇద్దరు రంగు వాయువులను వెదజల్లుతూ నినాదాలు చేశారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో, ఎనిమిది మంది భద్రతా సిబ్బందిని లోక్ సభ సెక్రటేరియట్ సస్పెండ్ చేసింది. భద్రతా లోపాల కారణంగా వీర్ దాస్, గణేశ్, అరవింద్, రాంపాల్, అనిల్, విమిత్, పర్దీప్, నరేందర్ లను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. మరోవైపు పార్లమెంటులో భద్రతా లోపాలపై ఈరోజు విపక్షాలు గందరగోళం సృష్టించాయి.

## స్పీకర్ స్థానంలో ప్రసాద్ కుమార్ కూర్చున్నాకే బీజేపీ ఎమ్మెల్యేల ప్రమాణం

**స్పీకర్గా ప్రసాద్ కుమార్ ఎన్నిక తర్వాతే ప్రమాణం చేసిన 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు**

**ప్రొటెం స్పీకర్గా అక్బరుద్దీన్ ఉండటంతో డిసెంబర్ 9న ప్రమాణం చేయని బీజేపీ ఎమ్మెల్యేలు**

**ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన కొందరు అధికార, విపక్ష సభ్యులు**



ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎనిమిదిమంది బీజేపీ ఎమ్మెల్యేలు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో ప్రమాణం చేశారు. వివిధ పార్టీల నుంచి గెలిచిన 99 మంది ఎమ్మెల్యేలు ఇటీవల ప్రమాణం స్వీకారం చేశారు. అయితే ప్రొటెం స్పీకర్గా అక్బరుద్దీన్ ఒవైసీకి అవకాశం ఇవ్వడం నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ బీజేపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు అప్పుడు ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉన్నారు. పూర్తిస్థాయి స్పీకర్ వచ్చాకే ప్రమాణం చేస్తానని స్పష్టం చేశారు. ఈ క్రమంలో వారంతా ఈ రోజు ప్రసాద్ కుమార్ సమక్షంలో ప్రమాణం చేశారు.

ఇక బీజేపీ ఎమ్మెల్యేలతో పాటు వివిధ కారణాలతో డిసెంబర్ 9న ప్రమాణం చేయని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేటీఆర్, కౌశిక్ రెడ్డి, కె ప్రభాకర్ రెడ్డి, టి పద్మారావు, పి రాజేశ్వర్ రెడ్డి నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ ఈ రోజు బీజేపీ ఎమ్మెల్యేలను ప్రమాణ స్వీకారానికి పిలిచినా వారు దూరంగా ఉన్నారు. ప్రసాద్ కుమార్ స్పీకర్ సీట్లో కూర్చున్న తర్వాతే వారు ప్రమాణం చేశారు. బీజేపీ నుంచి రాజాసింగ్, రామారావు పవార్ హిందీలో ప్రమాణం చేయగా, ఇతర ఎమ్మెల్యేలు తెలుగులో ప్రమాణం చేశారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్

**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక**

**స్పీకర్ గా బాధ్యతలను స్వీకరించాలని కోరిన ప్రొటెం స్పీకర్**

**గడ్డం ప్రసాద్ కు అభినందనలు తెలిపిన అధికార, విపక్షాలు**

తెలంగాణ నూతన అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం మరెవరూ నామినేషన్ వేయకపోవడంతో గడ్డం ప్రసాద్ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. స్పీకర్ గా గడ్డం ప్రసాద్ బాధ్యతలను స్వీకరించాలని అక్బరుద్దీన్ కోరారు. ప్రొటెం స్పీకర్ ఆహ్వానం మేరకు స్పీకర్ గా గడ్డం ప్రసాద్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం గడ్డం ప్రసాద్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, కేటీఆర్ తదితరులు తోడ్కొని వచ్చి స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. ఆ తర్వాత సభలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన ఛైర్ వద్దకు వెళ్లి అభినందనలు తెలిపారు.



ప్రస్తుతం స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన శాసనసభ కొనసాగుతోంది.

## వరల్డ్ కప్ కు ఎంపికైన హైదరాబాద్ అండర్-19 క్రికెటర్లకు కేటీఆర్ అభినందనలు

**ప్రస్తుతం ఆసియా కప్ లో భారత జట్టుకు ఆడుతున్న అవనీశ్, అభిషేక్**

**త్వరలో దక్షిణాఫ్రికాలో ముక్కోణపు సిరీస్, అండర్-19 వరల్డ్ కప్**

**అవనీశ్, అభిషేక్ లను ఎంపిక చేసిన బీసీసీఐ జూనియర్ సెలెక్షన్ కమిటీ**




హైదరాబాదీ అండర్-19 క్రికెటర్లు ఆరవెల్లి అవనీశ్ రావు, మురుగన్ అభిషేక్ ప్రస్తుతం అండర్-19 ఆసియా కప్ లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆసియా కప్ లో సత్తా చాటుతుండడంతో, వీరిద్దరినీ త్వరలో దక్షిణాఫ్రికాలో జరిగే ముక్కోణపు సిరీస్, అండర్-19 వరల్డ్ కప్ లో ఆడే భారత జట్టుకు కూడా ఎంపిక చేశారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణకు చెందిన యువ క్రికెటర్లు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతుండడం, అండర్-19 వరల్డ్ కప్ వంటి మెగా ఈవెంట్ కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆరవెల్లి అవనీశ్ రావు, మురుగన్ అభిషేక్ లకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా, ఆరవెల్లి అవనీశ్ రావు తన సిరిసిల్ల నియోజకవర్గానికి చెందినవాడు కావడంతో కేటీఆర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ప్రతిభావంతుడైన క్రికెటర్ రాజన్న సిరిసిల్ల నియోజకవర్గంలోని పోతగల్ గ్రామానికి చెందినవాడని వెల్లడించారు. వీరిద్దరూ ఆయా టోర్నీలలో రాణించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**వడ్డీ రేట్లను యూఎస్ ఫెడ్ స్థిరంగా ఉంచడంతో మార్కెట్లలో జోష్**

**930 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్**

**256 పాయింట్లు పెరిగిన నిఫ్టీ**



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ లాభాల్లో ముగిశాయి. కీలక వడ్డీ రేట్లను యూఎస్ ఫెడ్ స్థిరంగా ఉంచడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో, వారు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 930 పాయింట్లు లాభపడి 70,514కి ఎగబాకింది. నిఫ్టీ 256 పాయింట్లు పుంజుకుని 21,183కి చేరుకుంది.

**బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:**

టెక్ మహీంద్రా (3.91%), ఇన్ఫోసిస్ (3.61%), విప్రో (3.52%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (3.32%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (2.97%).

**టాప్ లూజర్స్:**

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-2.01%), నెస్లే ఇండియా (-1.04%), టైటాన్ (-0.32%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (-0.29%), మారుతి (-0.29%).

## కరాచీ బేకరీ అగ్ని ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధి... గగన్ పహాడ్‌లోని కరాచీ బేకరీ గోడౌన్‌లో జరిగిన పేలుడుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. క్షతగాత్రుల్లో ఎక్కువ మంది ఉత్తర ప్రదేశ్‌కు చెందినవారు ఉన్నట్లుగా సీఎంకు అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో ఎనిమిది మందిని కంచన్‌బాగ్ డీఆర్డీవో ఆసుపత్రికి తరలించినట్లు వారు ముఖ్యమంత్రికి చెప్పారు. కరాచీ బేకరీ గోడౌన్‌లో జరిగిన పేలుడు ధాటికి పదిహేను మంది కార్మికులు గాయపడ్డారు. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. పేలుడు ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## ముదిరాజులు నేర్పిన నిశ్శబ్ద గుణపాఠం!

ప్రజలు తమ గతానుభవాల సారాంశంగా ఓటుహక్కును వినియోగించడం ద్వారా పాలకవర్గాలకు జయాపజయాలతో పాటుగా అనేక గుణపాఠాలను కూడా బోధిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి గడచిన తొమ్మిదిన్నరేళ్ళుగా ముదిరాజులపట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరులను నిశితంగా పరిశీలిస్తున్న ఆ సామాజిక వర్గ ప్రజలు కీలకమైన ఎన్నికల సందర్భాన్ని తమ నిరసనను వ్యక్తంచేయడానికి అనువైన తరుణంగా ఎంచుకున్నారు.

ఎన్నికల సందర్భంలో 115 అసెంబ్లీ స్థానాలకు ప్రకటించిన పార్టీ అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి కనీసం ఒక్క పేరు కూడా లేకపోవడంతో తొమ్మిదిన్నరేళ్ళుగా ముదిరాజ్ సామాజిక వర్గంలో గూడుకట్టుకొన్న నిరాశా నిస్పృహలు పెల్లుబికాయి. టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ఆ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న కేసీఆర్ తమను సామాజికంగా, రాజకీయంగా అణిచివేస్తున్నారని రాష్ట్రం నలుమూలల పెద్ద ఎత్తున నిరసనలకు పూనుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైన నిరసన ప్రదర్శనలు అన్ని జిల్లాలకు విస్తరించాయి. ముఖ్యంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల, హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటతోపాటు, స్వయంగా కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ తదితర ప్రాంతాలలో నిర్వహించిన ర్యాలీలలో ముదిరాజులు భారీ సంఖ్యలో కదం తొక్కారు. రాష్ట్రవ్యాప్తంగా నెల రోజులపాటు నిరంతరంగా జరిగిన ముదిరాజుల ర్యాలీలు, ప్రదర్శనలు, సమావేశాల అనంతరం అక్టోబర్ 8న సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండులో జరిగిన భారీ బహిరంగ సభ ముదిరాజ్ సమాజంలో నెలకొన్న ఆగ్రహావేశాలకు వేదికగా మారింది. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరువు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను ఆశించిన నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులు తమ గొంతు వినిపించారు. అయినప్పటికీ అధికార పార్టీకి చెందిన అధినాయకత్వం ముదిరాజుల రాజకీయ ప్రాతినిధ్యం గురించి ఆలోచించలేదు. పర్యవసానంగా ముదిరాజ్ జాతి ప్రజానీకంలో టీఆర్ఎస్ పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల, అధినేత కేసీఆర్ పట్ల తీవ్రమైన నిరసన భావం స్థిరపడిపోయింది.

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నియమించిన వెనుకబడిన తరగతుల కమిషన్లలోగాని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ లోగాని, సమాచార హక్కు కమిషన్‌లోగాని, మరే ఇతర నామినేటెడ్ పదవుల్లోనూ ముదిరాజులకు ఎలాంటి ప్రాతినిధ్యం దక్కలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లోను ముదిరాజుల ఓట్లు గణనీయంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ఆ వర్గం నుంచి పార్టీ ఆవిర్భావం మొదలుకొని ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు కూడా కనీస అవకాశాలను కల్పించలేదు.ముదిరాజ్ జాతి మొత్తం ఎంతో ఆశతో ఎదురుచూసిన రిజర్వేషన్ అమలుకు సంబంధించిన సమస్య పరిష్కారానికి గడచిన తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి చొరవను ప్రదర్శించలేదు. 2014, 2018 ఎన్నికల సందర్భంగా ముదిరాజులను బీసీ%--%డీ నుంచి బీసీ%--%ఏ గ్రూపులోకి మారుస్తూ 2009లో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని అప్పటి టీఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా వెనుకబడిన తరగతుల కమిషన్ ద్వారా నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పిస్తామని కూడా హామీ పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు రెండుసార్లు బీసీ కమిషన్?లను ఏర్పాటు చేసినప్పటికీ ఈ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. 2010 నుంచి 2022 సెప్టెంబర్ వరకు దాదాపు పన్నెండేళ్ళపాటు సుప్రీంకోర్టులో ముదిరాజుల రిజర్వేషన్ సౌకర్యానికి సంబంధించిన కేసు నానుతున్నప్పటికీ దానిని పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చొరవను ప్రదర్శించలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీ శాసన సభ్యునిగా మంత్రిగా ముదిరాజ్ జాతి తరఫున ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించిన ఈటల రాజేందర్‌ను వ్యక్తిగత కక్షతో ప్రభుత్వం నుంచి, పార్టీ నుంచి బర్తరఫ్ చేశారనే దృఢమైన అభిప్రాయం ముదిరాజుల్లో నెలకొని ఉన్నది. ఈ కారణంగానే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలలో ముదిరాజ్ సామాజిక వర్గం పూర్తిస్థాయిలో ఈటల రాజేందర్‌కు మద్దతును అందించింది. ఉప ఎన్నికల సందర్భంలో ఆయనను ఓడించేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం తన అధికార బలాన్ని వినియోగించి చేసిన విశ్వప్రయత్నం ముదిరాజ్ సామాజిక వర్గంలో తీవ్ర వ్యతిరేకతను కలుగజేసింది. రాష్ట్ర శాసనసభలో ముదిరాజ్‌ల ప్రతినిధిగా భావించుకున్న తమ ఏకైక ప్రతినిధిని అవమానకరంగా ఇంటికి సాగనంపడంలో స్వయంగా ముఖ్యమంత్రి ప్రదర్శించిన అసహనం ముదిరాజుల్లో ఆ పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల నెలకొని ఉన్న వ్యతిరేకతను మరింత పెంచింది. ఇదే సమయంలో ముదిరాజుల తరఫున రాజ్యసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను అకారణంగా రాజీనామా చేయించి, శాసన మండలి సభ్యునిగా నియమించడం కూడా ముదిరాజులు జీర్ణించుకోలేకపోయారు. ఈటెల రాజేందర్ స్థానంలో డాక్టర్ బండ ప్రకాష్‌ను రాష్ట్ర మంత్రివర్గంలో చేర్చుకుంటారని అందరూ భావించినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి ప్రాతినిధ్యం లేని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవిని కట్టబెట్టడం ముదిరాజులను అవమానించడంలో భాగంగా ఆ వర్గంవారు భావించారు. ఒకవైపు ముదిరాజులకు ఈ ఎన్నికల్లో ఒక్క స్థానంలో కూడా అవకాశం కల్పించలేదని నిరసన తీవ్రస్థాయిలో బహిర్గతం అవుతున్న సందర్భంలోనే ఇదే జాతికి నాయకత్వం వహిస్తున్న కాసాని జ్ఞానేశ్వర్, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన మందా నగేష్ ముదిరాజ్, అంబర్‌పేట శంకర్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహించిన మామిళ్ళ రాజేందర్ లాంటి ముఖ్య నాయకులందరినీ పదవుల ఆశతో ప్రలోభ పెట్టి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడం కూడా ఆ పార్టీ పట్ల ముదిరాజుల్లో రాజుకున్న ఆగ్రహానికి ఆజ్యం పోసినట్లయింది. ఈ అన్ని కారణాలతోనే భారత రాజ్యాంగం తమకు కల్పించిన ఓటు హక్కు సాధనం ద్వారా ముదిరాజ్ జాతి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి నిశ్శబ్దంగానే ఒక గుణ పాఠాన్ని అందించారు.

# కొబ్బరి నీళ్లు ఈ సమయంలో తాగితే మంచిదట!

**అద్భుతమైన ఆరోగ్యకర పానీయంగా కొబ్బరి నీళ్లకు గుర్తింపు**

**ఎండాకాలంలో చాలా మందికి ఇదే ఫేవరెట్ డ్రింక్**

**డీహైడ్రేషన్ కు సహజ ఔషధం**

**ఉదయాన్నే కొబ్బరినీళ్లు తాగడం మంచిదంటున్న నిపుణులు**

కొబ్బరి నీళ్లు ఒక అద్భుతమైన ఆరోగ్య పానీయం. ఇది అందరూ అంగీకరించే విషయం. ప్రకృతి సిద్ధంగా లభించే కొబ్బరి నీళ్లలో ఎన్నో పోషకాలు ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే గుణం కొబ్బరి నీళ్లకు ఉంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్షతగాత్రులకు కొబ్బరినీళ్లనే సెలైన్ లా వాడారట. కొబ్బరినీళ్లను చలవ చేసే డ్రింక్ గా భావిస్తారు. ఎండా కాలంలో చాలామంది ఫేవరెట్ డ్రింక్ ఇదే. శరీరం చెమట రూపంలో కోల్పోయిన నీటిని ఇది భర్తీ చేస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతుంది.

కొబ్బరినీళ్లను తాగితే... చర్మం యొక్క తేమ నియంత్రణలో ఉండడమే కాకుండా, బ్యాక్టీరియా సంబంధ ఇన్ఫెక్షన్లపై పోరాడే శక్తి చర్మానికి లభిస్తుంది. అంతేకాదు, బరువు తగ్గడంలోనూ కొబ్బరినీళ్లు ఎంతో సాయపడతాయట. ఒక కప్పు కొబ్బరి నీళ్లలో 45 కేలరీలు మాత్రమే ఉంటాయని, వెయిట్ లాస్ కోరుకునేవారికి ఇది మంచి పానీయం అని నిపుణులు వెల్లడించారు.

అయితే, ఉదయం 10 గంటల సమయంలో కొబ్బరినీళ్లను సేవించడం ఆరోగ్యరీత్యా మంచిదంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఓ పోస్టు వైరల్ అవుతోంది. దీనిపై ప్రముఖ ఆరోగ్య నిపుణులు స్పందించారు.


నోయిడాలోని శారదా ఆసుపత్రికి చెందిన డాక్టర్ శ్రేయ్ శ్రీవాస్తవ్ ఏమన్నారంటే... "కొబ్బరినీళ్లను సాయంత్రం తాగడం కంటే పొద్దునే తాగడం మంచిది. అయితే మితంగానే తాగాలి. కొబ్బరి నీరు రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, శరీర జీవక్రియలకు అవసరమైన ఉత్తేజాన్ని అందిస్తుంది" అని వెల్లడించారు. అయితే, రక్తంలో అధిక మోతాదులో పొటాషియం నిల్వలు ఉన్నవారు కొబ్బరి నీళ్లకు దూరంగా ఉండడమే మంచిదని సూచించారు. కిడ్నీ సంబంధ వ్యాధులతో బాధపడేవారు, హృదయ స్పందన సమస్యలు ఎదుర్కొంటున్న వారు కొబ్బరి నీరు తాగరాదని డాక్టర్ శ్రీవాస్తవ్ స్పష్టం చేశారు.



మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పంకజ్ చౌదరి స్పందిస్తూ... ఆరోగ్యంగా ఉన్నవారు ప్రతి రోజూ కొబ్బరి నీళ్లు తాగాల్సిన అవసరం లేదని తెలిపారు.

# ఉపవాసాలు చేస్తున్నారా.. అయితే మీరు పాటించాల్సినవి ఇవే...

అటు శరీరాన్ని.. ఇటు ఆత్మనూ పరిశుద్ధం చేసే విశేష ప్రక్రియే ఉపవాసం. ఉపవాసం అంటే పరమాత్మ ధ్యాసలో ఉండడంతప్ప బలవంతాన అన్న పానీయాలకు దూరంగా గడపడం కాదు. అన్ని మతాల్లోనూ ఉపవాస సంప్రదాయం కనిపిస్తుంది. అయితే ఒక్కో తరహాగా.. ఒక్కో ప్రాంతంలో అనేక పద్ధ తులు కనిపిస్తాయి. పద్ధతి ఏదైనా సరే మనసుపెట్టి ఏకాగ్రతతో చేయగలిగితే ఉపవాస ఫలితాలు అందుకోవచ్చుని ఇటు వైద్య నిపుణులు, అటు ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు.



కార్తీకమాసం , ధనుర్మాసాల్లో వివిధ రకాల ఉపవాసాలతో కాలం . గడిపేస్తుంటారు. కొన్నిసార్లు ఉపవాసం మంచిదే. కారీ మంచినీళ్ళు కూడా తీసుకోకుండా కడుపుమాడ్చుకుని చేసే ఉపవాసం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఉపవాస సమయంలో కొన్ని కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అంటున్నారు వైద్యులు.

### ఇలాంటివారు చెయ్యొద్దు

ఆరోగ్యం సహకరిస్తే తప్ప ఉపవాసం చేయ కూడదు. అనారోగ్యంగా ఉన్నవారు ఉపవాసం చేయడం వల్ల లేనిపోని సమస్యలను కొనితెచ్చుకునే ప్రమాదం కూడా ఉంది. కొందరు అదే పనిగా వారంలో మూడు నాలుగు రోజులు ఉప వాసాలు చేస్తారు. నెలకు ఒకసారి ఉపవాసం చేయడంవల్ల ప్రయోజనం ఉంటుంది. కాని అదేపనిగా ఉపవాసాలతో పొట్ట మాడ్చుకుంటే ఆరోగ్యం దెబ్బతింటుంది.

డయాబెటిస్ పేషెంట్స్, గర్భవతులు, ఏవైనాదీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడేవాడేవారు ఉపవాసం చేయకూడదు

ఉపవాసం సరిగ్గా చేయకపోతే శరీరం - లోని కొవ్వు అంటే కండరాలు ఎక్కువగా కరిగి పోతాయి. మహిళలు స్ట్రెస్ పీరియడ్ గడిచిన వారం తర్వాత మాత్రమే ఉపవాసం చేయాలి. ఆ సమయంలో ఉపవాసాలు చేయడంవల్ల శక్తి క్షీణించి త్వరగా అలిసిపోయే ప్రమాదం ఉంది.

### ఉపవాసం వల్ల ప్రయోజనాలు

సరైన పద్ధతిలో ఉపవాసం చేస్తే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఉసవాసం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు పోతాయి. క్లెన్సింగ్ జరుగుతుంది. శరీరానికి శక్తి అందుతుంది. రోగనిరోధక వ్యవస్థ మరింత శక్తిమంతం అవుతుంది. శరీర విధుల నిర్వహణలో సమతుల్యత వస్తుంది. రక్తపీడనం త్వరగా తగ్గిపోతుంది. ఇది హైబీపీ ఉన్నవారికి మంచిదే కాని... లోబీపీ ఉన్నవారికి మాత్రం సమస్యలు వస్తాయి. ఉపవాసంవల్ల జీర్ణవ్యవస్థకు తగిన విశ్రాంతి దొరికి దాని పనితీరు మెరుగుపడు తుంది. ఇంద్రియాలను, మనసును అదుపులో పెట్టుకోవచ్చు. అదనపు కేలరీల బెడద లేనందున ఊబకాయం వంటి సమస్యలు త్వరగా రావు..

### ఉపవాసం చేసేవారికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి

సాధ్యమైనంత వరకూ ఉపవాస సమ యంలో పనిభారం లేకుండా చూసుకోవడం మంచిది. చాలామంది మహిళలు తినాలనే ధ్యాసనుంచి దృష్టి మరల్చుకునేందుకు ఇంటి పనుల్లో నిమగ్నమవుతారు. అలా కాకుండా కొంచెం కళ్ళు మూసుకుని విశ్రాంతి తీసుకోవాలి. మంద్రమైన సంగీతం వింటూ ఉండాలి. ధ్యానం చేయడం మంచిది..ఉపవాసం చేసిన మర్నాడు ఆకలిగా ఉందని అతిగా తినేయకూడదు. ముందుగా ద్రవాహారం తీసుకోవాలి. ఆ తర్వాత ఘనాహారం తీసుకుంటే మంచిది. ఎక్కువ మసాలాలు కాకుండా తేలికపాటి సాత్విక ఆహారం మాత్రమే తీసుకోవాలి. అన్నం కూరలతో పాటు, సగ్గుబియ్యం జావ, పండ్లముక్కలు తినాలి.

### ఉపవాసం కఠినంగా వద్దు

శరీరానికి ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవ ణాలు పోషకాలు అవసరమవుతాయి. ఇవన్నీ కొవ్వులో నిల్వ ఉండవు, వీటిని ఆహారంలో తీసు కోకపోతే శరీరానికి ఏవిధంగానూ అందవు. రక్తంలో ఎమినోయాసిడ్స్ లేకపోయినట్లయితే జీవక్రియ ప్రభావం కండరాలపై పడుతుంది. ఎప్పుడు పడితే అప్పుడు ఉపవాసాలు చేస్తుంటే. హార్మోన్లు ప్రభావితం అవుతాయి..అసలు ఏమీ తీసుకోకుండా చేసే కఠిన ఉప వాసాల వల్ల తలనొప్పి, డీహైడ్రేషన్ వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. జుట్టు పల్చబడి పోతుంది. ఆహారాల లోపాలకు సంబంధించిన ఇతర సమస్యలు తలెత్తుతాయి. అందుకే కఠి నంగా, చాదస్తంగా కాకుండా పోషకాహారం లభించే డ్రైఫ్రూట్స్, పండ్లు, తగినంత నీరు తీసు కుంటూ, పండ్లరసాలను తాగుతూ ఉపవాసం పాటించాలి.

# డెవిల్ హీరోయిన్ సెంటిమెంట్ కలిసొస్తుందా..?



నందమూరి కళ్యాణ్ రామ్ లీడ్ రోల్ లో అభిషేక్ పిక్చర్స్ బ్యానర్ లో అభిషేక్ నామా నిర్మించిన సినిమా డెవిల్. అభిషేక్ నామా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ సరసన మళయాళ భామ సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటించింది. డిసెంబర్ 29న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ట్రైలర్ రీసెంట్ గా రిలీజైంది. పీరియాడికల్ మూవీగా బ్రిటీష్ కాలం నాటి కథతో డెవిల్ ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ సినిమా ట్రైలర్ ఇంప్రెస్ చేసింది. బింబిసార సినిమాతో సూపర్ హిట్ అందుకున్న కళ్యాణ్ రామ్ అమిగోస్ తో ఫ్లాప్ అందుకున్నాడు. డెవిల్ తో తిరిగి ఫాంలోకి రావాలని చూస్తున్నాడు. డెవిల్ సినిమాలో సంయుక్త హీరోయిన్ గా నటించడం కూడా కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు.

మలయాళ పరిశ్రమ నుంచి వచ్చిన అమ్మడు తెలుగులో వరుస హిట్లు అందుకుంటుంది. భీమ్లా నాయక్, బింబిసార, విరూపాక్ష ఇలా హ్యాట్రిక్ హిట్లతో దూసుకెళ్తుంది సంయుక్త మీనన్. తన లక్కీ ఛార్మ్ ఈ సినిమాకు కూడా కలిసి రావాలని చూస్తుంది. ఆ హీరోయిన్ సినిమాలో ఉంటే హిట్ పక్కా అనే క్రేజ్ తెచ్చుకుంది కాబట్టి దానికి తగినట్టుగానే డెవిల్ రిజల్ట్ వస్తే మాత్రం ఆమెని ఆపడం కష్టమని చెప్పొచ్చు. డెవిల్ సినిమా ట్రైలర్ తో బజ్ పెంచే ప్రయత్నం చేసినా సినిమా దర్శకుడి మార్పు సందేహాలకు దారి తీస్తుంది. అయితే వివాదం పెద్దది కాకుండానే చూశారు. ఈ సినిమాకు కూడా సంయుక్త హిట్ సెంటిమెంట్ కలిసి వస్తుందేమో చూడాలి. టాలీవుడ్ లక్కీ హ్యాండ్ గా మారిన సంయుక్త మీనన్ సినిమాల విషయంలో ఆచి తూచి అడుగులేస్తుంది. అయితే డెవిల్ సినిమా సక్సెస్ అయితే మాత్రం అమ్మడి రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. ఆల్రెడీ కళ్యాణ్ రామ్ తో బింబిసార సినిమాలో నటించిన సంయుక్త మీనన్ ఆ సినిమా ఫలితాన్ని రిపీట్ చేస్తుదేమో చూడాలి. ఇక కళ్యాణ్ రామ్ విషయానికి వస్తే డెవిల్ సినిమాపై సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఈ సినిమాతో పాటుగా దేవర ప్రొడక్షన్ లో కూడా భాగం అవుతున్నారు నందమూరి హీరో. డెవిల్ సినిమాలో కళ్యాణ్ రామ్ లుక్ బింబిసార తరహాలోనే ఉంది. అందుకే నందమూరి ఫ్యాన్స్ డెవిల్ కూడా ఆ సినిమా రేంజ్ సక్సెస్ అందుకోవాలని ఆశిస్తున్నారు.

## నుపుర్ సనన్ సిజ్లింగ్ రెడ్ లెహంగా లుక్స్



## యాషిక ఆనంద్ మ్యాక్సీ డ్రెస్ తల తిప్పింది



# 2023 ఏడాదిని మిస్ చేసుకున్న టాప్ స్టార్స్ వీళ్ళే!

టాలీవుడ్ లో ఉన్న కొందరు స్టార్స్ 2023 ఏడాదిని పూర్తిగా మిస్ అయ్యారు. ఈ ఏడాది కొందరు స్టార్ హీరోల నుంచి ఒక్క సినిమా కూడా విడుదల కాలేదు. అలాంటి స్టార్స్ లో ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి హీరోలతో పాటు మరికొందరు సీనియర్, యంగ్ హీరోలు కూడా ఉండడం గమనార్హం. ఈ ఇయర్ లో మహేష్ నుంచి సినిమా రాలేదు. నిజానికి ఈ ఏడాది ఆగస్టులోనే 'గుంటూరు కారం' సినిమాని విడుదల చేయాలనుకున్నారు. కానీ త్రివిక్రమ్, మహేష్ మధ్య విభేదాల కారణంగా ప్రీ ప్రొడక్షన్ రెండుసార్లు వాయిదా పడడంతో చిత్ర నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. దాంతో ఆగస్టు నుంచి 2024 జనవరి 12కి ఈ సినిమా రిలీజ్ ని వాయిదా వేశారు. అలా మహేష్ 2023 సంవత్సరాన్ని మిస్ అయ్యాడు. '%===%' మూవీ తో గ్లోబల్ వైడ్ గా క్రేజ్ సంపాదించుకున్న రామ్ చరణ్, ఎన్టీఆర్ ఈ ఇయర్ స్టార్టింగ్ లో ఆస్కార్ ప్రచారంలో పాల్గొనడంతో వాళ్ల కొత్త సినిమా షూటింగ్స్ ఆగిపోయాయి. ఎన్టీఆర్ 'దేవర' ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. 2024 ఏప్రిల్ లో ఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ అవ్వబోతోంది. మరోవైపు శంకర్ గత రెండు సంవత్సరాలుగా 'గేమ్ చేంజర్' షూటింగ్ చేస్తూనే ఉన్నాడు. మరో రెండు నెలల పాటు ఈ మూవీ షూటింగ్ ఉండబోతోంది. దాని కారణంగా రామ్ చరణ్ గేమ్ చేంజర్ 2024 ద్వితీయార్థంలో రిలీజ్ కానుంది. ఇక అల్లు అర్జున్ విషయానికొస్తే, డైరెక్టర్ సుకుమార్ 'పుష్ప 2' ని 2023 లో విడుదల చేయాలనే ప్రణాళికను విరమించుకున్నాడు. ఎందుకంటే ఫస్ట్ పార్ట్ పాన్ ఇండియా వైడ్ భారీ సక్సెస్ అందుకోవడంతో సీక్వెల్ అంతకుమించి ఉండాలని ప్లాన్ చేశారు. దాంతో 2024 ఆగస్టు కి పుష్ప2 ప్లాన్ చేశారు. ఫలితంగా ఈ ఇయర్ అల్లు అర్జున్ నుండి ఎలాంటి మూవీ రిలీజ్ అవ్వలేదు. వీళ్లతో పాటు సీనియర్ హీరోలైన నాగార్జున, వెంకటేష్ యంగ్ హీరోలు రానా, శర్వానంద్ ఈ సంవత్సరం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయకపోవడం ఆశ్చర్యకరం.గత ఏడాది 'ఒకే ఒక జీవితం' సినిమాతో సక్సెస్ అందుకున్న శర్వానంద్ ప్రస్తుతం తన 35వ సినిమాతో బిజీగా ఉన్నాడు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా పలు అనివార్య కారణాలతో షూటింగ్ వాయిదా పడుతూ వచ్చింది. దాంతో 2023లో ఈ సినిమాని విడుదల చేయలేకపోయారు. అటు వెంకటేష్ ఈ ఇయర్ 'రానా నాయుడు' వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆయన నుంచి థియేటర్స్ లో సినిమా రిలీజ్ కాలేదు. డిసెంబర్లో రిలీజ్ కావలసిన 'సైంధవ్' వచ్చే ఏడాది జనవరి 13 కి వాయిదా పడింది. ఇక వరుస ఫ్లాప్స్ తర్వాత నాగార్జున మూడు నెలల క్రిందే 'నా సామిరంగా' మూవీని స్టార్ట్ చేశాడు. దీనికంటే ముందు చాలా విరామం తీసుకున్నాడు. దీంతో ఈ ఏడాది నాగ్ నుంచి కూడా సినిమా రాలేదు

